# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

సంఖ్య:పి2/797(01)/2026 - డి.పి.టి.ఓ../అన్నమయ్య

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,
మదనపల్లి, తేదీ.24.02.2026.

**టెండరు ప్రకటన**

**కాంట్రాక్టు పనుల కొరకు నమూనా**

అన్నమయ్య జిల్లా నందలి డిపోలలో ఈ కింద తెలియపరచిన కాంట్రాక్టు పనుల కొరకు ఆసక్తి కలిగిన వ్యాపారులు / సంస్థల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

| వరుస సంఖ్య | బస్ స్టేషన్ / డిపో / యూనిట్ | కాంట్రాక్టు పనులు | పనివారి సంఖ్య | టెండరు ధరావత్తు (రూ.) | పని విలువ |
|---|---|---|---|---|---|
| 1 | పీలేరు యందు | (టిమ్మర్ వర్క్స్) | 1 ( స్కిల్డ్) (21917 X 1 X 24) / 2.5% = 13,150 | 15,000 | Rs. 21,917/- |
| 2 | పీలేరు యందు | OPRS పీలేరు బస్ స్టాండ్ నందు | అధిక మొత్తము బాడుగ కార్పొరేషన్ కు చెల్లించు పద్ధతిలో | 10,000 | |
| 3 | అన్నమయ్య డిస్ట్రిక్ట్ | సప్లయింగ్, మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ ఆఫ్ 32 inch. NEW L.E.D. TVs With six speakers in E. 22 సూపర్ లగ్జరీ బస్సులు, E.17 అల్ట్రా డీలక్స్ బస్సులు at అన్నమయ్య డిస్ట్రిక్ట్ డిపోస్ (MPL-1, MPL-2 & RCTY) యందు without Advertisement Rights E.1 @ Rs.1,295/- మించకుండా | - | 45,000 | NOT EXCEED Rs.1,295/- |
| 4 | రాయచోటి యందు | అసిస్టెంట్ మెకానిక్స్ | 14 (సెమీ స్కిల్డ్) (18200 X 14 X 24) / 2.5% = 1,52,800/- | 1,60,000 | Rs. 2,54,800/- |
| 5 | పుంగనూరు యందు | ఇంద్ర బస్సుల యందు అటెండర్ కొరకు, పుంగనూరు డిపో. | 3 (అన్ స్కిల్డ్) (14625 X 3 X 24) / 2.5% = 26,325/- | 30,000.00 | Rs. 43,875/- |
| 6 | మదనపల్లి-1, రాయచోటి, మదనపల్లి-2 మరియు పుంగనూరు యందు | కెమికల్ వాషింగ్ ఆఫ్ స్పెషల్ టైప్ ఆఫ్ బస్సెస్ ఇంద్ర బస్సుకు రూ. 750/-, సూపర్ లగ్జరీ రూ. 650/-, అల్ట్రా డీలక్స్ రూ. 500/- మించకుండా | - | 80,000 | INDRA Rs. 750/-, SL Rs. 650/-, ULD Rs. 500/- |
| 7 | రాయచోటి యందు | డిసి ఎలక్ట్రీషియన్ వర్క్స్ | 1 ( స్కిల్డ్) (21917 X 1 X 24) / 2.5% = 13,150 | 15,000 | Rs. 21,917/- |
| 8 | రాయచోటి యందు | HSD ఆయిల్ టాప్ అప్ | 3 (అన్ స్కిల్డ్) (15404 X 3 X 24) / 2.5% = 27,727 | 30,000 | Rs. 46,212/- |

డి.పి.టి.ఓ/అన్నమయ్య    డిప్యూటీ సి.యమ్.ఇ/అన్నమయ్య    డిప్యూటీ సి.టి.యం(O&C)/జోన్-IV    అకౌంట్స్ ఆఫీసరు/అన్నమయ్య    డిపో మేనేజరు/మదనపల్లి-2

షరతులు:

1) కాంట్రాక్టు పనులకు సంబంధించిన టెండరు ఫారములను అన్ని డిపో మేనేజరు వారి కార్యాలయములో 17/03/26 తేది నుండి 30/03/26 వ తేదీ సాయంత్రం 17.00 గంటల వరకు అమ్మబడును. పూర్తి చేసిన టెండరు ఫారములను 31/03/26 తేదీన 14.00 గంటల లోపున రీజినల్ మేనేజర్ వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. సదరు టెండర్లను 31/03/26 వ తేదీన 15.00 గంటలకు టెండరుదారుల సమక్షములో తెరువబడును.

2) ఒక్కొక్క కాంట్రాక్టు పనికి విడివిడిగా టెండరు ఫారమును సమర్పించవలెను. అర్హతలు, నిబంధనలు టెండరు ఫారము తో జతపరచబడినవి.

3) టెండరుదారుడు టెండరు దాఖలు చేయు సమయమున టెండరు యొక్క కవరు మీద తాను టెండరు వేయదలచిన కాంట్రాక్టు పని పేరు, బస్ స్టేషన్ గురించి స్పష్టంగా వ్రాయాలి.

4) ధరావత్తు సొమ్ము (ఇ.యం.డి.) ను , అకౌంట్స్ ఆఫీసరు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, అన్నమయ్య డిస్ట్రిక్, రాయచోటి (ACCOUNTS OFFICER PUBLIC TRANSPORT DEPARTMENT, ANNAMAYYA DISTRICT, RAYACHOTY) వారి పేరున డి.డి. తీసి, టెండరు ఫారమునకు జతపరచవలెను. ధరావత్తు సొమ్ము జతపరచబడని టెండరు ఫారమును తిరస్కరించబడును.

5) పూర్తి వివరములు అనగా కాంట్రాక్టు పని విధానము, టెండరు నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారములను అన్ని డిపో మేనేజరు వారి కార్యాలయముల నుండి పొందవచ్చును. టెండరు ఫారము ధర (బస్ స్టేషన్ వారీగా) క్రింద తెలుపబడినవి. A) మదనపల్లి-1, మదనపల్లి-2 మరియు పీలేరు కు సంబంధించి రూ.1,180/- (రూ.1,000/- + 180/- @ 18% జి.యస్.టీ. తో కలిపి); B) వాయలపాడు, రాయచోటి మరియు కలికిరి బస్ స్టేషన్స్ కు సంబంధించి రూ.885/- (రూ.750/- + 135/- @ 18% జి.యస్.టీ. తో కలిపి); C) పుంగనూరు, చిన్నమండెం, గాలివీడు, కలకడ మరియు ఇతర బస్ స్టేషన్స్ కు సంబంధించి రూ.295/- (రూ.250/- + 45/- @ 18% జి.యస్.టీ.తో కలిపి)

6) కాంట్రాక్టు కాల పరిమితి 02/03/05 సం.లు. కాంట్రాక్టరు పనితనమును బట్టి అగ్రిమెంట్ కాలపరిమితిని పొడిగించుటకు అవకాశము కలదు.

7) టెండర్లు ఆర్టీసీ ప్రధాన కార్యాలయము నుండి జారీ చేయబడిన మరియు అమలులో ఉన్న ఆదేశములను అనుసరించి టెండరు దారులు / వారి ఆధీకృత వ్యక్తులతో జరుపు చర్చలకు లోబడి ఎంపిక చేయబడును.

8) పైన తెలిపిన పనుల వివరములు / ప్రదేశములు, తదితర సమాచారము కొరకు టెండరు ఫారములను వేయకముందే సంబంధిత డిపో మేనేజర్ వారిని సంప్రదించగలరు.

9) ప్రస్తుతము నడుస్తున్న కాంట్రాక్టు పూర్తి ఐన తరువాతనే క్రొత్త కాంట్రాక్ట్ అలాట్ చేయబడును.

10) ఏ కారణము చూపకనే, ఏ ఒక్క టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని తిరస్కరించుటకు మరియు రద్దు చేయుటకు టెండరు కమిటీ వారికి సర్వ హక్కులు కలవు.

11) గూడ్స్ మరియు సర్వీసు టాక్స్ @ 18% లేక ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లైసెన్సుదారుడు చెల్లించవలెను.

12) కాంట్రాక్టర్లు తప్పని సరిగా జి.యస్.టి. రిజిస్ట్రేషన్ నెంబరు కలిగియుండవలెను.

13) మినిమమ్ వేజస్ (కనీస జీతము) కన్నా తక్కువ కోట్ చేసిన ధరఖాస్తును తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్మును సంస్థ ఖాతాకు జమ చేయబడును.

14) మినిమమ్ వేజస్ (కనీస జీతము) కన్నా ఎక్కువ కోట్ చేసిన ధరఖాస్తును తిరస్కరించబడును.

15) 'ఎ' మరియు 'బి' క్లాసు బస్ స్టేషన్లకు సంబంధించి టాయిలెట్స్, బస్ స్టేషన్ స్వీపింగ్, క్లీనింగ్ పనుల కొరకు టెండర్లను వేయుటకు సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ రిజిస్ట్రేషన్ ఉన్న వారు మాత్రమే టెండర్ల యందు పాల్గొనుటకు అర్హులు.

16) శ్రామిక్స్ కొరకు ఏదేని ఐ.టి.ఐ. అర్హత కల్గిన వారిని మాత్రమే నియమించాలి మరియు ట్రిమ్మర్/ డి.సి.యలక్ట్రీషియన్ కొరకు సంబందిత ఐ.టి.ఐ. అర్హత కల్గిన వారిని మాత్రమే నియమించాలి. ఆర్.టి.సి. యందు అప్రెంటిషిప్ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

DISTRICT PUBLIC TRANSPORT OFFICER
APSRTC, ANNAMAYYA DISTRICT
RAYACHOTY